నాడీ పట్టిన డిఎంహెచ్ఓ

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని అరమ పంచాయతీ మారుమూల పీటీజీ గ్రామం జుబ్రిపాడులో డీఎంహెచ్‌వో జమాల్ బాషా శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పీహెచ్సీలో సందర్శించిన ఆయన బాలింతలకు అందుతున్న వైద్య చికిత్సల తీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సుఖ ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మందుల నిల్వలపై ఆరా తీశారు. అనంతరం 104ద్వారా జుబ్రిపాడులో జరిగిన వైద్య శిబిరంలో సందర్శించిన ఆయన నాడి పట్టి గిరిజనులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఇంటింటికెళ్లి మాతా శిశు వైద్య సంరక్షణకు కల్పించిన కార్డును విధిగా పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న వైద్యం తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలను నిర్వహించిన ఆయన శస్త్ర చికిత్సలకు సిద్ధంగా ఉండాలని గిరిజనులకు సూచించారు. ఈ కార్యక్రమంలోవైద్యాధికారులు రాంబాబు, అంబిక రమణి, ఎంపీహెచ్ఐవో శౌరి, పీహెచ్ఎన్ రత్నం, హెచ్ఎస్ రామారావు, హెచ్వీ మంజుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల వ్యయంతో రచ్చబండ నిర్మాణనికి భూమి పూజ

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని గసభ గ్రామ పంచాయతీ పరిధిలోనున్న లోగిలి గ్రామంలో రచ్చబండ నిర్మాణనికి ఆ పంచాయతీ సర్పంచ్ పాంగి. సునీత శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు 2లక్షలతో రచ్చబండ నిర్మాణం జరుగుతుందని చెప్పారు. ఈ రచ్చబండ నిర్మాణం కోసం గ్రామ ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. గ్రామ సమస్యలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చర్చించుటకు వేధిక కానుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో పంచాయతీ నిధులు లేక ఇబ్బంది పడ్డామని ఈ సందర్భంగా తెలియపరచారు. అలాగే వీధి దీపాల మరమ్మతులు, త్రాగు నీరు, పారిశుద్ధ్య పనులు,డ్రైనేజీ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గసభ ఎంపిటిసి వంతాల జెమ్మ ఉప సర్పంచ్ కొర్రా. మహదేవ్ గసభ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్, వార్డుమెంబర్స్ పాంగి సత్యనారాయణ, గెమ్మెలి. పార్వతి, శాంతి, ఫీసా ఉపాధ్యక్షుడు కొర్రా గోవింద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణేష్, పంచాయతీ అధికారులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మాపురం రోడ్డు పరిస్థితిపై చర్చ

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ ధర్మాపురం గ్రామ రోడ్డు పరిస్థితి గురించి ఆ గ్రామస్థులతో కూటమి నాయకులు చర్చించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో ఈ రోడ్డు చేయటానికి అనుమతి వచ్చిందని ఈ రహదారి నిర్మాణం చేయటానికి దారకొండ గ్రామానికి చెందిన పిల్లా సత్యనారాయణ(బుజ్జి)అనే వ్యక్తి గుత్తేదారుడుగా తీసుకొని రహదారి పూర్తి చేయకుండా సగం వరకు పని చేసి బిల్లులు మార్చు కొని వదిలేసాడని కూటమి నాయకులు ఆరోపించారు. మా గ్రామస్తులు అందరు కలిసి అతనికి అడిగినా సమాధానం పొంతన లేకుండా చెపుతున్నాడని గ్రామస్థులు కూటమి నాయకులకు చెప్పరన్నారు.కూటమి నాయకులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి రహదారి పనులు పూర్తి చేయిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ ఎంపీటీసీ పోతురాజు, గోవిందరాజు, శోభ జగన్, పేసా కమిటీ అధ్యక్షులు శెట్టి రాంబాబు, అలాగే గ్రామస్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు జరగకపోవడంపై ఎంపిటిసి బుజ్జిబాబు నిలదీత

విశాలాంధ్ర-జి.కె.వీధి. : జికెవీది మండలంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో గాలికొండ ఎంపిటిసి, అంపురంగి బుజ్జి బాబు పలు పనులు జరగకపోవడంపై సంబంధిత అధికారులను నిలదీశారు. ట్రైబల్ వెల్ఫేర్ జెఇని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2023 నుండి 2024 మార్చి వరకు మండలంలో, వివిధ గ్రామాల్లో, మెటల్,సిసి, బీట్ రోడ్లు కోసం, కోట్లు, రూపాయలు, కేటాయించి, పనులు జరగకుండానే, కోట్లు, రూపాయలు కాంట్రాక్టుల, ఖాతాలో జమ చేయడం జరిగింది. కాని పనులు మాత్రం, జరగలేదు అని ప్రశ్నించారు. చాల కాలం నుంచి వివిధ గ్రామాల్లో రోడ్లు, మంజూరు అయ్యాయి కానీ ఫారెస్ట్, శాఖ అనుమతులు లేక, లక్కవరపు పేట, పంచాయతీ సురవరం, గాలికొండ, పంచాయతీ ఆకులూరు,ఇటు వంటివి మండలంలో చాలా రోడ్లు మధ్యంతరంగా ఆగిపోయాయని, కాబట్టి ఫారెస్ట్ శాఖ వారు తక్షణమే రోడ్డులకు అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

దేవరపల్లి నల్లరాయి క్వారీ తక్షణమే మూసేయాలి

- పోలీసులు కేసులు నమోదు చేస్తామని బెదిరించడం సరికాదు
- కురిడిమెట్ట, కొత్తబులో ఇల్లగోడలు పగుళ్ళు, గర్భిణీలు చిన్నారులు మృతి
- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా పాడేరు మండలం, గబ్బంగి పంచాయతీ పరిధి దేవరపల్లి నల్ల రాయి క్వారీని తక్షణమే నిలిపేయాలని అటు గిరిజన సమస్య నాయకులు కూడ. రాధాక్రిష్ణ ఇటు కురిడిమెట్ట, కొత్తబు సంయుక్త గ్రామాల నుంచి పెద్దఎత్తున మహిళలు, యువకులు గత కొంతకాలంగా ఆందోళన చేస్తూ నిరసనలు చేస్తూ క్వారీకి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారు. దీంతో కొంతకాలం ఆపేసిన క్వారీ మరల తెరిపించే దిశగా అడుగులు వేస్తూ పాడేరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీస్ కురిడిమెట్ట కొత్తబు రెండు గ్రామాల సరిహద్దులో ఉండడంతో రెండు గ్రామాల్లో ఉన్న యువకులను గత రెండు రోజులుగా స్టేషన్లో పిలిచి బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీంతో శనివారం ఉభయ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్టేషన్లో చేరుకొని పోలీసుల తీరును నిరసిస్తూ ఆందోళన చేశారు. కాగా ఉభయ గ్రామాల ప్రజలు నల్ల రాయి క్వారీని తక్షణమే నిలిపేయాలని ఆ గ్రామ పరిధిలో శనివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పిసా కమిటి అధ్యక్ష కార్యదరులు బోయిని. రాధాక్రిష్ణ, బద్నాయిని. సింహాచలం మాట్లాడుతూ దేవరపల్లి నల్ల రాయి క్వారీలో మోతాదుకు మించి హై పవర్‌తో పేల్చడంవల్ల ఆ శబ్దాలకు ఇల్లు గోడలు పగుళ్ళ వచ్చిందని, గతంలో ఎన్నడు లేని విధంగా మరణాల సంఖ్య అధికంగా పెరిగిందని, ఇప్పటికే సీదారి. కొండమ్మ (బాలింత), సీదారి. రత్నకుమారి (బాలింత), అలాగే సీదారి. నాగరత్నం కి చెందిన ఇద్దరు ఆడ మగ పిల్లలు చనిపోయారని, సీదారి. శాంతి కు చెందిన ఒక పాప చనిపోగా, బోయిని. శాంతికి చెందిన ఒక బాబు చనిపోగా, బోయిని రాజేశ్వరికి చెందిన ఒక బాబు చనిపోగా, గెమ్మెలి. భవానికి చెందిన ఒక బాబు చనిపోగా, బోయిని చిన్నతల్లికి చెందిన ఒక బాబు చనిపోగా, బోయిని లింగమ్మకి చెందిన ఒక బాబు చనిపోగా, ఇలా అనేక మంది గత రెండేళ్ల మాగ్రామాల్లో మృత్యువు గోస సంకించిందని, ఇంత పెద్ద మొత్తంలో ప్రాణ నష్టం జరిగిన నల్ల రాయి క్వారీ నిర్వాహకులు మాకు సంబంధం లేనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. గత ఏడాది జరిగినా ప్రాణ నష్టానికి క్వారీ యజమానిపై చర్యలు తీసుకోవాలీ, మరల తెరిపించాలని చూస్తే ఊరుకునేది లేదని, ఉభయ గ్రామాల ప్రజలతో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, నిరాహార దీక్ష నిర్వహించాడానికి కూడా వెనుకంజ వేసే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పోలీసుల బెదిరింపులకు భయపడేది లేదని, క్వారీ నిలిపేయాలని, ఖబడ్దార్, ఖబడ్దార్ క్వారీ యాజమాన్యం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఇప్పటికైనా పోలీసులు, క్వారీ యాజమాన్యం వెనక తగ్గకపోతే ఆందోళన చేశామని హెచ్చరించారు. ఈకార్యక్రమానికి గ్రామపెద్దలు రేగం బొంజుబాబు, సీదారి అప్పన్న, సీదారి వెంకటరావు, బోయిని కాంతారావు, బోయిని కొండబాబు, బోయిని. రామారావులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళ, వృద్ధులు పాల్గొన్నారు.

సహచర విద్యార్థి ఉన్నతాధికారి కావడం సంతోషదాయకం

రాజమండ్రి ఓఎన్జిసి డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భాగ్యవతి

విశాలాంధ్ర-చింతపల్లి : మాతోటి విద్యార్థినిగా పదవ తరగతి వరకు చింతపల్లిలో విద్యను అభ్యసించి ఉద్యోగినిగా అంచెలంచెలుగా ఎదిగి నేడు రాజమండ్రి ఓఎన్‌జిసిలో డిప్యూటీ కలెక్టర్‌గా పనసల భాగ్యవతి బాధ్యతలు స్వీకరించడం తమకెంతో గర్వకారణమని చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989లో పదవ తరగతి చదివిన ఆమె తోటి విద్యార్థులు అన్నారు. శనివారం చింతపల్లిలో కలసిన కొంతమంది ఆమె సహచర విద్యార్థులు మాట్లాడుతూ తమతో పాటు విద్యనభ్యసించి ఉన్నతాధికారినిగా నియమితులు కావడం, ఈరోజు బాధ్యతలు స్వీకరించడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. అదే క్రమంలో ఆమె (భాగ్యవతి) మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వారు (మిత్రులు) అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఆమె సహచర విద్యార్థులు తమర్భ కొండమ్మ (కోరాబు శాంతి), డి కృష్ణవేణి, పి అంజమణి, మాదల నాగరత్నం, మాదాబత్తుల రమణకుమారి, షేక్ ఖాసిం వలి, పెద్దాడ రాజుబాబు, బండారు చిట్టిబాబు, కంకిపాటి వెంకటరమణ, సంపరి ప్రేమ్ సాగర్. షేక్ నూర్ సాహెబ్, త్రివేదుల సత్తిబాబు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో వంద శాతం ఉద్యోగలు గిరిజనులకే కేటాయించాలి

జీసీసీ ఛైర్మన్‌ను కలిసిన ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

విశాలాంధ్ర-పాడేరు : మెడికల్ కళాశాలలో భర్తిచేయనున్న 244 పోస్టులను స్థానిక ఆదివాసీ గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌ను ఆయన క్యాంప్ కార్యలయంలో శనివారం గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ మర్యాధపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసారు. గిరిజన ప్రాంతంలో వందల సంఖ్యలో నిరుద్యోగా యువతి యువకులు ఉన్నరని స్థానిక ఉద్యోగాలు లేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నరన్నారు. గిరిజనులకు వంద శాతం ఉద్యోగాలు ఇవ్వలన్నారు. అలాగే కళాశాల నిర్మాణంకు భూములు ఇచ్చిన దాత్తలకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని కోరారు. సానుకులంగా స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరంకు నావంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయము,
చింతూరు.

టెండర్ నోటీసు

చింతూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయము వారికి చేతి పంపుల నిర్వహణ కొరకు చేతిపంపు విడిభాగాలు సరఫరా చేయుటకు రిజిష్టర్డ్ ఫరం వారి నుండి టెండర్లు ఆహ్వానించడమైనది. ఆసక్తి కలవారు తేది. 1.12.2024 నుండి 7.01.2025 వరకు టెండర్లు సమర్పించగలరు. పూర్తి వివరములకు ఎంపీడీఓ కార్యాలయం, చింతూరు వారిని సంప్రదించగలరు.

సం/-
మండల పరిషత్ అభివృద్ధి అధికారి
చింతూరు

పత్రికా విలేఖర్లు కావలెను

విశాలాంధ్ర తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఈక్రింది మండలాలు **మారేడుమిల్లి, రంపచోడవరం,** ప్రాంతాలకు అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం.
7989138129, 7386603589

విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

దుర్గంధం పోయేదెప్పుడో... రహదారి నిర్మాణం జరిగేదెన్నడో..?

- నాలుగేళ్లైన పూర్తి కాని పద్నాలుగు కిలోమీటర్ల రోడ్డు... - బిల్లు అందక చేతులెత్తేసిన గుత్తేదారు
- కూటమి పాలన లోనైనా మోక్షానికి ఎదురుచూపులు

విశాలాంధ్ర-కురుపాం : నాలుగేళ్ళైనా పద్నాలుగు కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తి చేయడంపై రెండు ప్రభుత్వాలు చూపుతున్నా నిర్లక్ష్యం పై కురుపాం పరిశర ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పెదమేరంగి జంక్షన్, సీమనాయుడు వలస జంక్షన్, కురుపాం మెయిన్ రోడ్డు లలో నాలుగు సంవత్సరాలుగా నెలకొన్న అధ్వాన్న పరిస్థితి పై మండిపడుతున్నారు. గత ప్రభుత్వంలో తోటపల్లి-గుణుపూర్ రోడ్డులో తోటపల్లి-కురుపాం వరకు పద్నాలుగు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి సుమారు 33కోట్ల రూపాయలు మంజూరు చేసి రహదారి వెడల్పు, శాస్వత సిమెంట్ కాలువ లు, బి.టి రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. సగం నిర్మాణ పనులు పూర్తి చేసిన గుత్తేదారుకు సకాలంలో బిల్లు విడుదల కాకపోవడం,గుత్తేదారు భాగస్వామి అకాల మరణం పొందటం ఈ రహదారి నిర్మాణానికి శాపంగా మారింది. వర్షాలు కురిసే సమయంలో వాహనదారులు అవస్థలు వర్ణణాతీతం. ప్రధాన కూడళ్లలో ఏర్పడిన రెండు అడుగులు పైబడిన గుంతలు తీవ్ర ఇబ్బందులు గురిచేసాయి. ఇటీవల తాత్కాలికంగా గుంతలు పూడ్చే ప్రయత్నం చేసినప్పటికీ సమస్య తీరలేదు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు నాలుగేళ్లుగా యధాతథంగా ఉన్నాయి. ప్రధానంగా కురుపాం ధూళికేశ్వర ఆలయం ముందు కల్వర్టు నిర్మాణం జరుగక పోవడంతో పంచాయతీ మురుగు నీరు మొత్తం ఆలయం ముందు రహదారిపైనే ప్రవహిస్తోంది. తీవ్ర దుర్గంధం వెదజల్లి అసౌకర్యానికి గురిచేస్తోంది. మురికి నీరు నిత్యం ప్రవహించడం వల్ల రహదారిపై గుంతలు ఏర్పడి రోజూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అలాగే మెయిన్ రోడ్డులో గుంతలు కారణంగా దుమ్ముధూళి వ్యాపారులు, ప్రజలకు సమస్యగా మారింది. కూటమి ప్రభుత్వం తక్షణమే తోటపల్లి-కురుపాం రహదారి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

ఎంపీడీవో త్రివిక్రమరావు

విశాలాంధ్ర-సీతానగరం : గ్రామాల్లోని వయోజనులందరని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని ఎంపీడీవో పాండ్రకి త్రివిక్రమరావు పిలుపునిచ్చారు. శనివారం నాడు వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ శిక్షణతరగతులు రెండవరోజు సమావేశంలో ఆయన మాట్లాడారు. వయోజన విద్య ప్రయోజన విద్యని, ప్రతి మహిళ అక్షరాస్యురాలయితే కుటుంబం అక్షరాస్యత సాధిస్తుందన్నారు. దేశం ఆర్థికంగా బాగుపడాలంటే అక్షరాస్యత ఎంతో అవసరమని తెలిపారు. వెలుగు సంఘ సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. వెలుగు ఏపీఎం శ్రీరాములు నాయుడు కార్యక్రమాన్ని వివరిస్తూ మండలంలో మహిళ లందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మ, వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాలకు చెందిన వాలంటీర్లు మహిళలు పాల్గొన్నారు.

చేపల పెంపకంతో ఉపాధి పొందాలి

మత్స్యకారులతో మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు : చేపల పెంపకంతో మత్స్యకారులు ఉపాధి పొందాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం సాయంత్రం వెంగళరాయసాగర్‌లో చేపపిల్లలు విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని మత్స్యకారులకు సూచించారు.ఐటిడిఏ ద్వారా గిరిజన ఉపప్రణాళిక పథకంలో భాగంగా వందశాతం రాయితీతో 80-100మి.మీల సైజుగల 24 లక్షల 75 వేల చేపపిల్లలను మత్స్యకారుల ఉపాధికోసం అందిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మత్సకారుల కోసం అనేల సంక్షేమ పథకాలను రాయితీతో అందిస్తుందన్నారు.జిల్లా మత్సశాఖ అధికారి వేముల తిరుపతయ్య మాట్లాడుతూ కట్ల, రోహ, మృగాల అను మూడు రకాల చేప పిల్లలను ప్రభుత్వం వందశాతం రాయితీతో అందించిందన్నారు. ఈ చేప పిల్లలు వాటికి లభించిన ఆహారపదార్థాలను బట్టి 8-9 మాసాలలో కేజీ, కేజీన్నర వరకు పెరుగుతాయని చెప్పారు. అన్నంరాజువలస, సమీపంలో ఉన్న 8 గిరిజన గ్రామాలకు చెందిన 413 మత్స్యకార కుటుంబాలు చేపల వేటను ఆధారంగా చేసుకొని జీవిస్తున్నారన్నారు.వారి జీవన విధానాన్ని మెరుగుపరచడం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సాలూరు, మక్కువ మండలాల పార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేష్, గుళ్ల వేణుగోపాల్, ఉమ్మడి జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు బర్రి చిన్నప్ప, అన్నంరాజువలస సర్పంచ్ చీమల రాములమ్మ, స్థానిక మత్సకార సంఘం అధ్యక్షుడు సురాపాటి ఆదినారాయణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి గిరిజన ఆదివాసి సాంస్కృతిక మహోత్సవముల గోడపత్రికలు ఆవిష్కరణ

ఐటీడీఏ పిఓ యస్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-సీతంపేట : ఫిబ్రవరి 5, 6 తేదీలలో రాజమండ్రి నందు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఎన్.టి.ఆర్ కన్వెన్షన్ ఆడిటోరియం నందు ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఆదివాసి సాంస్కృతిక మహోత్సవములు గోడ పత్రికలను ఐటీడీఏ పిఓ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ భారతదేశంలో గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలతో పాటు ఆదివాసి గిరిజన ప్రజలదేనని వారన్నారు.రాజమండ్రి లో జరిగే జాతి స్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సవములు కార్యక్రమాన్ని గిరిజన విద్యార్థులు, ప్రజలు పాల్గొని ఆదివాసీ సాంప్రదాయాన్ని సంస్కృతులను, ప్రపంచానికి చాటి చెప్పాలని వారు అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కె.అక్కులప్పనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడవతు విష్ణునాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.భగవాన్, మన్యం జిల్లా అధ్యక్షులు జి. భవానీప్రసాద్, సెక్రటరీ డి. వెంకటరమణ, ఐటీడీఏ ఏ పి ఓ జి.చినబాబు, డిప్యూటీ డైరెక్టర్ అన్నదొర, చిన్న నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో జడ్పీ విద్యార్థులకు ద్వితీయ బహుమతి

విశాలాంధ్ర-కురుపాం : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగిన వక్తృత్వ పోటీలో కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలు పొందినట్లు ప్రధానోపాధ్యాయులు తోట శంకర రావు తెలియజేసారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన పదవ తరగతి విద్యార్థులు శశిశ్రీ, రిషిత పార్వతీపురంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. శనివారం పార్వతీపురం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో షీల్డ్ సర్టిఫికెట్లు అందు కున్నారని తెలిపారు. అలాగే కురుపాం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఓటర్ల దినోత్సవ కార్య క్రమంలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తహసీల్దార్ బహుమతులు అందజేసినట్లు చెప్పారు.

పెద్దూరు పాఠశాలలో డ్రాయింగ్ పోటీలు

విశాలాంధ్ర-సీతంపేట : మండలం పెద్దూరు ప్రభుత్వ పాఠశాలలో 15వ జాతీయ ఓటర్లు దినోత్సవమ్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ పి. అప్పలరాజు ఆదేశాలు మేరకు విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు 25వ తేది శనివారం నిర్వహించడం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు ఎస్. ప్రసాద్ తెలిపారు. ఈ పోటిల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వటం జరిగింది అని సహాఉపాద్యాలు నెల్లి. సత్యం నాయుడు తెలిపారు. విఆర్ ఓ వినోద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రికి స్వాగతం పలికిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం జిల్లా కేంద్రంలో శనివారంనాడు జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమమంత్రి గుమ్మడి సంధ్యారాణికి నియోజకవర్గ టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. ఆమెకు దుస్సాలువ కప్పి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. టిడిపి నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు బార్నాల సీతారాం రవికుమార్ చంద్రమౌళి వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నేడు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగావైకెఎం లోని టిడిపి పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గం లోని పార్టీ నాయకులు హాజరుకావాలని మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూలం

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటుహక్కు ఎంతో కీలకమని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఆర్.సి.యం కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్లకార్డులను ప్రదర్శించి ఓటు హక్కు మన బాధ్యతకూడా అని, నిజాయితీగా ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి నినాదాలతో విద్యార్థినీ, విద్యార్థులు చైతన్య ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పటిష్ట ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు పౌరుల బాధ్యతలను గుర్తు చేసి స్ఫూర్తి నింపేందుకు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లాలో 7,81,898 మంది ఓటర్లు కలిగియున్నారన్నారు. ఉన్నత విద్య కోసం వేరే ప్రాంతాలకు వెళ్లే యువత ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటర్ల వినియోగ శాతం 80 నుంచి 82 వరకు నమోదుకాగా ఇంకా పెరగాల్సి బాధ్యత అందరిపై ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యువత ఓటుహక్కు నమోదు తోపాటు ఓటు హక్కు లేని వారికి ఓటర్ గా నమోదు చేయడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యం పరిడవిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించారు. 18 ఏళ్లు నిండిన యువతకు ఫోటో ఓటరు గుర్తింపు కార్డులను కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేసారు. కొత్త ఓటర్లు నమోదులో సమర్ధవంతంగా పనిచేసిన బిఎల్ఓలను ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనం, ఉపన్యాసం వంటి పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా ధ్రువ పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మ చంద్రారెడ్డి, తాసిల్దార్ జే.జయ లక్ష్మీ, ఉప తాసిల్దార్ పీ.కిరీటి, కళాశాల ప్రిన్సిపల్ రామారావు, జే.బి. తిరుమల ఆచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య గురుకుల పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ ఆధ్వర్యంలో 2025-26 విద్యా ఏడాదికి భామిని, మెలియాపుట్టి మండలాల్లో నిర్వహించబడుతున్న ఏకలవ్య గురుకుల పాఠశాలలు లో 6తరగతి ప్రవేశాలుకు ఆన్‌లైన్ ద్వారా aptw gurukulam ap gov in దరఖాస్తు చేసుకోవాలని పిఓ యస్వాంతకుమార్‌రెడ్డి పత్రిక ప్రకటన ద్వార తెలిపారు. ఈ ఎమ్ఆర్ఎస్ భామిని బాయ్స్ 30గర్ల్స్ 30 టోటల్ 60సీట్లు, మెలియాపుట్టి ఈ ఎమ్ఆర్ఎస్ పాఠశాలలో బాయ్స్ 30, గర్ల్స్ 30, టోటల్ 60సీట్లు దరఖాస్తులు ఆఖరి తేదీ 19-02-2025 అని తెలిపారు.

ఆధార్ కేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

విశాలాంధ్ర-కురుపాం : ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఎ. మన్మధరావు అన్నారు. మండలంలో నీలకంఠాపురం సచివాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధారులో పుట్టిన తేదీలు, పేర్లు తప్పులు ఉండి అనేక పథకాలకు దూరమవుతున్న లబ్ధిదారులకు ప్రభుత్వం చక్కని అవకాశాన్ని కల్పించింది కావున ఈ అవకాశాన్ని వినియోగించుకుని నీలకంఠాపురం పరిసర ప్రాంతాల్లో ఆధార్ సమస్యలు ఉన ప్రజలు సచివాలయం వద్దకు వచ్చి ఆధార్‌ను సరి చేసుకోవాలని కోరారు.

జిల్లాలో బాల్య వివాహాలను నిరోధించాలి

హెచ్పీవి వేక్సినేషన్ పై సీఎం దృష్టికి తీసుకువెళ్తా
రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: బాలికల హక్కులను పరిరక్షిస్తూ, వారి అవసరాలను తీర్చగలిగితే సమాజంతో పాటు, ప్రపంచాన్ని మార్చకలిగే శక్తిమంతులు బాలికలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా మహిళలు, బాలికల కొరకు ప్రత్యేకంగా ఒక రోజును కేటాయించడమే సమాజంలో మహిళలకున్న గౌరవాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా సాధికారత సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయని అన్నారు.అందులో భాగంగా లిబేటీ బచావో %-% బేటీ పఢావోలి కార్యక్రమం నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక లయన్స్ కళ్యాణ మండపంలో బేటీ బచావో - బేటీ పఢావో కార్యక్రమం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడ బిడ్డ అంటే భారం కాదని బలమైన, ధైర్యవంతులైనవారని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం, బాలికల సాధికారత కొరకు ప్రతి ఆడపిల్లను చదివించి, వారిని సంరక్షించాలని అదే లిబేటీ బచావో-బేటీ పఢావోలి లక్ష్యమని అన్నారు. జిల్లాలో రక్తహీనత ఎక్కువగా ఉందని, దీన్ని నిరోధించేందుకు గ్రుడ్లు, పౌష్టికాహారం కలిగిన బలవర్ధకమైన ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. లింగవివక్ష పట్ల సమాజంలో ఉండే అసమానతలు పూర్తిగా తొలగాలని, ఇందుకు తల్లితండ్రుల నుంచే మార్పురావాలని ఆమె ఆకాంక్షించారు. ప్రతీ ఆడపిల్ల విద్యను అభ్యసించి మంచి రంగాల్లో రాణించాలని, కావున చదువుపై దృష్టి సారించాలని విద్యార్థులకు మంత్రి పిలుపునిచ్చారు. లక్ష రూపాయల ఖర్చుతో ప్రతీ అంగన్వాడీ కేంద్రానికి తాగునీరు, మరుగుదొడ్డి ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్న సంగతిని మంత్రి గుర్తు చేసారు. రక్తహీనత నివారణ దిశగా అమ్మకు అమృత ఆహారం మరియు బేటీ బచావో %-% బేటీ పఢావో గోడ పత్రికలను కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు.

ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ నేటి సమాజంలో లింగ వివక్ష ఉండరాదని, అమ్మాయిలను బాగా చదివించి, ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించాలని విద్యార్థుల తల్లితండ్రులను కోరారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న సంగతిని ఆమె గుర్తుచేస్తూ, ముఖ్యంగా తల్లితండ్రుల్లో మార్పురావాలని, ఆ మార్పుతోనే ఆడపిల్లలు బాగా చదువుకుని, వారికి నచ్చిన రంగాల్లో విజయం సాధించగలరని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు.పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ కిశోరి బాలికలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతీ ఒక్క ఆడపిల్ల దీని ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శక్తిని మరింత పెంపొందించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. మహిళలు లేని సమాజమే లేదని, ప్రస్తుత భారత రాష్ట్రపతి కూడా ఒక మహిళేనని ఆయన గుర్తుచేసారు. ఆత్మ విశ్వాసంతో చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించిన మహిళామణులు ఎందరో ఉన్నారని, వారందరూ నేటి కిశోరి బాలికలకు స్ఫూర్తిదాయకమన్నారు. వారందరూ విద్యతోనే అనుకున్న లక్ష్యాలను సాధించగలిగారని, అదే స్ఫూర్తితో ప్రతి ఆడపిల్ల విద్యను అభ్యసించి మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఒక గృహిణి, విద్యావేత్త, పారిశ్రామిక వేత్త, రాజకీయ నాయకులు కావాలన్నా చదువే ముఖ్యమని, విద్య ఒక్కటే అన్నింటికీ మూలమని కలెక్టర్ స్పష్టం చేసారు. ఆడపిల్లలు సాధికారిత సాధించాలనే దిశగా గత పదేళ్లుగా బేటీ బచావో %-% బేటీ పఢావో కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంగతిని వివరించారు. ఈ ఏడాది జనవరి 22 నుంచి మార్చి 8వ తేదీ వరకు బేటీ బచావో %-% బేటీ పఢావో కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ కార్పొరేషన్ సంచాలకులు పువ్వల లావణ్య, కాపు కార్పొరేషన్ సంచాలకులు గండి రామి నాయుడు, కొప్పులవెలమ కార్పొరేషన్ సంచాలకులు గొట్టాపు వెంకట నాయుడు, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చిన్మయిదేవి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి టి.కనకదుర్గ, ఐసీడిఎస్ సీడీపీఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, కిశోరి బాలికలు, తల్లితండ్రులు, ఇతర అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పశు సంపదపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-అనంతగిరి : పశు సంక్షేమం పక్షోత్సవంలో భాగంగా ఈ రోజు గుమ్మ కోట ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు పశుపోషణ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు పశు సంతతిని మేలు జాతి పశువులుగా వృద్ధి చెయ్యడం వల్ల వాటి యొక్క ఉత్పత్తి ,ఉత్పాదకత పాలు మాంసం గుడ్డు యొక్క విలువ ఆధారితం పెంచి ఆర్థిక అభివృద్ధి సాధించడం వల్ల జాతి స్థూల ఆదాయం, తలసరి ఆదాయం పెరుగుతుంధని కాశీపట్నం పశువైద్యాధికారి సాగర గణేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో డెబ్బై శాతం ప్రజలు పశుసంపద మీద ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి జీవనం సాగిస్తున్నారాని పశుసంపద ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించడమే కాకుండా, ఆహార భద్రత వల్ల జీవనప్రమణాలు మెరుగుపడతాయిఅని నిరుద్యోగ యువతకు పాడి, గొర్రెలు, మేకలు పెంపకం మరియు కోళ్ల పెంపకం ద్వారా మెరుగైన ఉపాధి దొరుకుతుందిని భారతదేశం పాల ఉత్పత్తిలో మొదటి స్థానం, మాంస ఉత్పత్తిలో ఐదవ స్థానం మరియు గుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉంది. పశుసంపద యొక్క ఉత్పత్తి ఉత్పదకతను పెంచడం ద్వారా ప్రజలకు నాణ్యమైన పోషకాలతో కూడిన ఆహారం లభ్యమవుతాయి. విద్యార్థులు పశుసంపద , పశుజాతుల ఉపయోగాలు, పశు వ్యాధులు, వాటి నివారణ చర్యలు , పాడి ,మేకలు, గొర్రెలు మరియు కోళ్ల పరిశ్రమ, యాజమాన్య పద్ధతులు, ఆర్థిక అభివృద్ధి మొదలగు వాటిపై విషయపరిజ్ఞానం కలిగి సామాజిక స్పృహతో సమాజానికీ ఇతోధికంగా ఉపయోగపడాలని ఇందుములంగా అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీపతి ఇతర ఉపాధ్యాయులు , జూనియర్ వెటర్నరీ అధికారి సుధవాని మరియు సచివాలయ పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొత్త జీవో అమలు చేయాలి
సిఐటీయు అల్లూరి జిల్లా కమిటి అధ్యక్షుడు బోసంగి చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొత్త జీవో అమలు చేసి ఆసుపత్రులలో పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిఐటీయు అధ్యక్షుడు బోసంగి చిన్నయ్య పడాల్ అన్నారు. అల్లూరి జిల్లా పరిధిలోని పాడేరు, అరకు, ముంచంగిపుట్టు, చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రులలో గడచిన 20 ఏళ్లకు పైగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత వైసీపీ ప్రభుత్వం 2019 లో 16 వేల రూపాయలు జీతాలు చెల్లిస్తామని చెప్పి జి.ఓ జారీ చేసినప్పటికీ పారిశుధ్య కార్మికులకు నేటికీ గరిష్టముగా 10,200 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. నెలల తరబడి జీతాలు అందక, పీఎఫ్, ఈఎస్ఐ లు కార్మికుల నుండి వసూలు చేసినప్పటికీ సంబంధిత గుత్తేదారుడు (కాంట్రాక్టర్) పీఎఫ్, ఈఎస్ఐ సొమ్ము సక్రమంగా చెల్లించడం లేదని, తక్షణమే కాంట్రాక్టు విధానం రద్దు చేసి డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ) ద్వారా వేతనాలు చెల్లించాలని, అదే విధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొత్త జి.ఓ జారీచేసి కనీస వేస్తతం రూ.26వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో 100 పడకలకు సంబంధించి పారిశుధ్య కార్మికులుగా కేవలం 20 మంది మాత్రమే పనిచేస్తున్నారని, పని భారం అధికమై వారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చినా, తమ సమస్య పరిష్కారం కాలేదని, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొత్త జీవోను తీసుకువచ్చి ఆసుపత్రి పారిశు కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు (కనీస వేతనం 26000 చెల్లించాలి. బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలి, వేతనంలో కోతలు విధించకుండా పూర్తి వేతనం ఇవ్వాలి, వంద పడకలకు సరిపడా సిబ్బందిని నియమించాలి, కార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలి, ప్రతినెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలి, పని పరికరాలు, యూనిఫామ్ సక్రమంగా పంపిణీ చేయాలి, వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలి, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి, విశ్రాంతి గది సదుపాయం కల్పించాలి, మగవారికి షిఫ్ట్ డ్యూటీలు ఇవ్వాలి, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి, కొత్త కార్మికులకు పిఎఫ్ నెంబర్లు ఇవ్వాలి, పిఎఫ్, ఈఎస్ఐ యాజమాన్యం సక్రమంగా చెల్లించాలి అనే పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పారిశుధ్య కార్మికులతో కలసి స్థానిక ఆసుపత్రి సూపరిండెండెంట్ జి ప్రభావతికి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, వైద్యాధికారి చంద్రశేఖర్, హెడ్ నర్స్, చిన్నయ్య పడాల్ తోపాటు మంగ వేణి, రిటిక, ఈశ్వరరావు, సుమన్, గున్నమ్మ, బేబీ, రామారావు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలి

మంప ఎస్సై కే.శంకర్రావు

విశాలాంధ్ర-కొయ్యూరు : వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు ప్రమాదాల నివారణకు పూర్తిస్థాయిలో పోలీసులకు సహకరించాలని మంప ఎస్సై కే.శంకరరావు అన్నారు. శనివారం ఉదయం ఆయన తమ సిబ్బందితో కలిసి కొయ్యూరు మండలంలోని మంప జంక్షన్ వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శంకర్రావు వాహనదారులకు రహదారి నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు వాహనదారులు రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని అలాగే పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించవద్దని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడద నీ అలా ఇచ్చినట్లయితే వాహనదారులపై చర్యలు తప్పవని సూచించారు. అతివేగం ప్రమాదమని, నిదానమే ప్రధానమని హితవు పలికారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఇతర రికార్డులను సక్రమంగా కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఎవరైనా రహదారి నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జనసేనకు కేంద్ర ఎన్నికల సంఘం తీపి కబురు

గాజు గ్లాస్ గుర్తు రిజర్వ్
విశాఖ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారాం

విశాలాంధ్ర-చింతపల్లి : కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి తీపి కబురు అందించిందని ఆ పార్టీ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారాం అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు లభించిందన్నారు. దీంతో గాజు గ్లాసు గుర్తును ఈసీ రిజర్వ్ చేసిందన్నారు. ఈ మేరకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసిందన్నారు. దీంతో ఈసీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేనకు చోటు దక్కిందన్నారు. ఇప్పటి వరకూ రిజిస్టర్డ్ పార్టీగానే ఉన్న జనసేనకు రాజకీయ పార్టీగా పూర్తిస్థాయిలో గుర్తింపు దక్కిందన్నారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు రిజిస్టర్డ్ పార్టీ హోదాలోనే జనసేన పోటీ చేసిందనీ, జనసేన అభ్యర్థన మేరకు ఎన్నికల సమయంలో గాజు గ్లాసు గుర్తును ఈసీ కేటాయించిన విషయం తెలిసిందే. జనసేన పోటీ చేసిన నియోజకవర్గాల్లో మాత్రమే గాజు గ్లాస్ గుర్తు జనసేనకు కేటాయించారనీ, మిగిలిన నియోజకవర్గాల్లో ఫ్రీ సింబల్ జాబితాలో పెట్టిన విషయం తెలిసిందే అన్నారు. తాజాగా జనసేనకు ఈసీ గుర్తింపు రావడంతో ఇకపై గాజు గ్లాస్ గుర్తును ఆ పార్టీకి మాత్రమే కేటాయించనున్నారన్నారు. జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చి జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో శత శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు నమోదు చేసుకుందన్నారు. పోటీ చేసిన 21 శాసనసభ, 2 లోక్ సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుందన్నారు. ఈ క్రమంలో జనసేన గుర్తింపు పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకొందన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆశయంతో మార్చి 14, 2014న జనసేన పార్టీ స్థాపించిన కొణిదెల పవన్ కల్యాణ్ సంకల్పం, దశాబ్ద కాలం అలుపెరగని పోరాటం, లక్షలాది మంది జనసైనికుల శ్రమకు ఫలితంగా, శత శాతం

గెలుపుతో చారిత్రక విజయం నమోదు చేయడం జరిగిందన్నారు. రాజకీయ చరిత్రలో పెను సంచలనం సృష్టించిన జనసేన పార్టీ, నేడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన శుభ సందర్భంలో ప్రతీ జనసైనికునికి, వీరమహిళలకు, నాయకులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతిఒక్కరూ ఎన్నికల్లో ఓటు వేయాలి

సబ్ కలెక్టర్ అపూర్వ భరత్

విశాలాంధ్ర-చింతూరు: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి, ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని చింతూరు ఐ.టి.డి.ఎ ప్రోజెక్ట్ ఆఫీసర్ & సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఓటర్లను కోరారు . జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చింతూరు మండల రెవెన్యూ విభాగం, తహసీల్దార్ యస్. చిరంజీవి బాబు ఆధ్వర్యంలో చింతూరు ఐ.టి.డి.ఎ. కార్యాలయం నుండి చింతూరు సెంటర్ వరకు ప్లకార్డులు, నినాదాలతో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించి ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. తొలుత అపూర్వ భరత్ పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి తాను కూడా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ పి.అంబేద్కర్, తహసీల్దార్ చిరంజీవి బాబు, ఆర్ఐ విఘ్నేష్, మల్లు దొర, రామచంద్ర, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ మీరా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం, అధ్యాపకులు యం.శేఖర్, జి.వెంకటరావు, యన్.యస్.యస్. ఆఫీసర్ జి.సాయికుమార్, యస్.అప్పనమ్మ, ఆర్.సి హెచ్.నాగేశ్వరరావు, యన్.రమేష్, బి.శ్రీనివాసరావు, యన్.వి.వి.యస్.యన్.మూర్తి, జె.ఎలిజబెత్, బి.అప్పలనాయుడు, కె.గణేశ్, డి.శ్రీనివాసరావు తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఐ.టి.డి.ఎ. సెమినార్ హాల్లో నిర్వహించిన అవగాహన సదస్సులో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినియోగంపై వక్తలు అవగాహన కల్పించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీల విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇరువురు సీనియర్ ఓటర్లను ప్రాజెక్ట్ ఆఫీసర్ అపూర్వ భరత్ ఘనంగా సన్మానించారు.

పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్

విశాలాంధ్ర-చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, ఓఎస్డి జగదీష్ అడహల్లి, ఏఎస్పి పంకజ్‌కుమార్ మీనా ఆధ్వర్యంలో చింతూరు మండలం,లోని పేగ పంచాయతీ అల్లిగూడెం గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాంలో భాగంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్, మెడికల్ క్యాంప్, ప్రజలతో భోజనం కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. పేగ పంచాయతీలో గల గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవటం, వారికి సరైన రవాణా సౌకర్యం లేకపోవుట, మెరుగైన వైద్య సదుపాయం సకాలంలో అందక చాలామంది అనారోగ్యంతో బాధపడుతున్నారని, సెల్ఫోన్ నెట్వర్క్ లేని ప్రాంతాలు, ముఖ్య గ్రామాలకు అనుసంధానం లేకపోవడం వంటి అసౌకర్యాలతో మెరుగైన జీవన విధానంకు నోచుకోని కారణంగా పోలీస్ డిపార్ట్మెంట్, వారి కోసం అనేక సౌకర్యాల కల్పనలో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా శనివారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసారు. ఈ మెడికల్ క్యాంపు లో సుమారు 250 మంది వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యం పొంది యున్నారు. అదేవిధంగా ఏడుగురాళ్లపల్లి, పేగ మధ్య రోడ్డు పునరుద్ధరణ, చింతూరు నుండి అల్లిగూడెం వరకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం నడుస్తున్నందున, ఈ బస్సు సౌకర్యాన్ని మల్లంపేట వరకు పొడిగించాలన్న కోరికను స్థానిక ప్రజలు కోరారు. అందుకు ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా సానుకూలంగా స్పందించి ,వారి కోరిక మేరకు త్వరలోనే ఆ రెండు కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్ నందు 20 టీమ్స్ పాల్గొని ఉన్నతమైన క్రీడా పటిమను ,స్ఫూర్తిని ప్రదర్శించి, అల్లిగూడెం గ్రామానికి చెందిన టీమ్స్ గెలుపొంది, వారికి నిత్యం ఉపకరించే స్మార్ట్ వాచెస్, కప్పులను బహూకరించారు . పోలీసు శాఖ ఏర్పాటు చేసిన విందు నందు సుమారు 800 మంది విందు స్వీకరించినారు. పేగా పంచాయతీ సర్పంచ్ కార్యక్రమం లో మాట్లాడుతూ పోలీస్, వైద్యుల పరస్పర సహకారంతో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని కొనియాడినారు. సిఆర్పిఎఫ్ ఏటిపి క్యాంపు ఏర్పాటు చేయడం ద్వారా పేగా పంచాయతీ గ్రామాలలో శాంతిభద్రతలు నెలకొన్నాయని, చింతూరు పోలీసు వారి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడినారు. ఈకార్యక్రమంలో చింతూరు ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా ఐపిఎస్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండ్ చేతన్ బిఆర్, సిఐ నాగేంద్రప్రసాద్, చింతూరు పిఎస్ ఎస్ హెచ్ ఓ పి రమేష్, చింతూరు డిప్యూటీ డా. పుల్లయ్య, చింతూరు పిహెచ్సి డాక్టర్. ఎంవి.కోటి రెడ్డి, ఏడుగురాళ్లపల్లి పీహెచ్సీ డాక్టర్ ప్రసన్న, డా.బాల నరసింహుడు, డా.గురుతేజ్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డా రాజశేఖర్ రెడ్డి, డా.శశికళ, డా. జోష్న తదితరులు పాల్గొన్నారు.

ప్రేరణ కార్యక్రమాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-జిమాదుగుల : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం జిమాదుగుల మండల కేంద్రంలో జిమాదుగుల సబ్ ఇన్స్పెక్టర్ షణ్ముఖరావు యువతకు 28వ తారీఖున పాడేరులో జరుగునున్న ప్రేరణ కార్యక్రమాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అంతేకాకుండా గ్రామంలో నాటు సారా నిర్మూలన పై అవగాహన కల్పిస్తూ పదవ తరగతి పాస్ అయిన ప్రతి ఒక్కరు ప్రేరణ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించుకునే విధంగా మీ అందరికీ పోలీసులు ఎప్పుడు తోడ్పడుతామని గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని గ్రామాలలో గంజాయి సాగు చేయడం రవాణా చేయడం పండించుట వీటిపై సమాచారం ఇవ్వాల్సిందిగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వాస్తవాలను వక్రీకరించి ప్రకటనలు చేయడం మానండి

- దిగజారుడు రాజకీయాలకు దిగకండి
- బాధిత కుటుంబాలను పరామర్శించని మాజీ ఎమ్మెల్యే
- వైకాపాపై నిందారోపణలు చేయడం తగదు
- ఎంపీపీ అనూష దేవి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత, సర్పంచ్లు లలిత, సోమరత్నం

విశాలాంధ్ర-చింతపల్లి : వాస్తవాలను వక్రీకరించి ప్రకటనలు చేయడం మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, చౌడుపల్లి, కొత్తపాలెం సర్పంచ్‌లు గెమ్మేల లలిత వనగల సోమరత్నం అన్నారు. ఎంపీపీ కార్యాలయం వద్ద శనివారం వారు మాట్లాడుతూ వాముగెడ్డ కొత్తూరు గ్రామంలో వారంరోజుల వ్యవధి ముగ్గురు నవజాత శిశువులు మరణిస్తే దానిని వక్రీకరించి ప్రకటనలు చేయడం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. వాస్తవాలను వక్రీకరించి ప్రకటనలు చేయడం ఆమెకు అలవాటని దుయ్యబట్టారు. వైకాపా ప్రభుత్వంలో గర్భిణీలకు గర్భిణీల వసతి గృహాలు (బెర్త్ వెయిటింగ్ హాల్స్) ఏర్పాటుచేసి మెరుగైన వైద్యం అందించడంతోపాటు మాతాశిశు మరణాలు లేకుండా చేసామన్నారు. నేడు ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో పర్యవేక్షణ లోపించి నవజాత శిశు మరణాలు సంభవించాయన్నారు. ఒకే గ్రామంలో వారం రోజుల వ్యవధిలో ముగ్గురు నవజాత శిశువులు మృత్యువాత పడితే కనీసం ఆ కుటుంబాలను పరామర్శించని ఆమె వాస్తవ విరుద్ధంగా ప్రకటనలు గుప్పించడం సిగ్గు చేటన్నారు. శిశువులు మరణించిన వారం రోజుల తర్వాత ఆ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడాన్ని ప్రజలు చిత్కరిస్తున్నారన్నారు. బిడ్డలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాలను స్వయంగా వెళ్లి పరామర్శించి మనో నిబ్బరం కల్పించిన పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజుని శిశు మరణాలపై రాజకీయం చేస్తున్నారని విమర్శించడం ఆమె అవివేకానికి నిదర్శనం అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ పై అనేక ఆరోపణలు ఉన్నాయనీ, రోగులు ఆసుపత్రికి వెళితే కనీసం పట్టించుకోరనీ, తిడతారని, కసురుకుంటారని చింతపల్లిలో ఎవరినడిగినా చెబుతారన్నారు. బాధిత కుటుంబాలు శిశువులను ఆసుపత్రికి తీసుకు వెళితే పట్టించుకోకపోవడం వలననే తమ పిల్లలు మరణించారని, ఆమె సరైన వైద్యం అందించి ఉంటే పిల్లలు బతికే వారనీ, సిబ్బంది ఫోన్ చేసి పేషెంట్లు వచ్చారని చెప్పినా కనీసం ఆమె రాలేదని ఎలక్ట్రాన్ మీడియా ముందు బాధితులు ఆవేదన వ్యక్తం చేసిన విషయం తమ వరకు రాలేదా అని వారు ప్రశ్నించారు. అటువంటి వారిని వెనుకేసుకు రావడం తమ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. వైకాపా ప్రభుత్వం నాడు నేడు పేరిట గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అందులో భాగంగానే పాడేరులో వైద్య కళాశాల, చింతపల్లి లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్న విషయాన్ని కళ్ళు తెరిచి చూడాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామాన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎటువంటి వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రస్తుతం ఆ పరిస్థితి కనుమరుగు అయిందన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా ఆ గ్రామాన్ని సందర్శించి వాస్తవాలు తెలుసుకొని ప్రకటనలు చేయాలని ఈ సందర్భంగా వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లీ, మాజీ వైస్ ఎంపిపి బూసరి కృష్ణారావు, సీనియర్ నాయకులు సాగిన గంగన్నపడాల్ ,వనగల బెన్నిబాబు, దాసరి మత్సరాజు, గెమ్మెలి సింహాచలం, పీసా ఉపాధ్యక్షులు లోచలి రాజారావు, పెదపూడి మధు, పసుపులేటి మత్యలింగం పడాల్ తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరుకున్నా ఏకలవ్య భూబాధితుల ఆందోళన

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ఏకలవ్య పాఠశాల నిర్మాణం కోరకు భూములిచ్చి 7 సంవత్సరాలు కావస్తున్న వారికి ఉద్యోగలు ఇవ్వలేదని తమకు న్యాయం చేయ్యాలని కోరుతు గత మూడు రోజులుగా బాధితులు చేస్తున్న దీక్ష శనివారం కూడా కొసాగింది. ఈసందర్భంగా దీక్ష శిభిరంలో గురుకులం ఓఎస్‌డి ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ సుమంత్ కుమార్ సింగ్‌లు శనివారం భూ బాధితులు ఆందోళన చేస్తున్న శిబిరంలో చేరుకొని మాట్లాడుతూ బాధితులకు తగు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని బాధితుల వద్ద ఉన్న పత్రాలను పరిశీలించారు. హామీలు వద్దు ఉద్యోగ ఉపాధి కల్పన తక్షణమే అధికారికంగా ప్రకటించాలని, లేనివక్షంలో తమకు న్యాయం జరిగేంత వరకు ఆందోళనలు చేపడుతూనే ఉంటామని బాధితులు మొరాయించారు. బాధితులకు అండగా వైకాపా సీనియర్ నాయకులు టి.రాందాసు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.పరశురం, బాధితులు పాల్గొన్నారు.

హెూలీ క్రాస్ స్కూల్లో ఘనంగా జరిగిన 3వ స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలో గల హెూలీ క్రాస్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) లో శనివారంనాడు 3వ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న తహశీల్దార్ కె. ప్రసన్న కుమార్, ప్రత్యేక అతిథిగా పాల్గొన్న సీతానగరంకు చెందిన టి ఓ ఆర్ పారిస్ ఫీస్ట్ రెవరెండ్ ఫాదర్ వర్గీస్, ఎంపీడీవో త్రివిక్రమరావు, సర్పంచ్ జొన్నాడ తేరేజమ్మలు పాల్గొని నిర్వహించారు. క్రీడలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడాజ్యోతి కార్యక్రమాన్ని, క్రీడలు ప్రారంభించే ముందు పావురాన్ని ఎగురవేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడా పతాకాన్ని ఎగరవేశారు.3వ క్రీడా స్పోర్ట్స్ కార్యక్రమ ఆవశ్యకతను మేనేజర్ సిస్టర్ ఆనంద్, ప్రిన్సిపాల్ సిస్టర్ నీలిమ గ్రేస్ బిలాంగ్ లు వివరించారు. హెూలీ క్రాస్ స్కూల్ పాఠశాలలో విద్యా ప్రమాణాలు గూర్చి, సంస్కృతిక కార్యక్రమాలు గూర్చి వివరించారు. క్రమశిక్షణకుమారుపేరుగా హెూలీ క్రాస్ స్కూలని, మంచి ఫలితాలు సాధిస్తున్న విద్యాసంస్థగా పేరు ఉందన్నారు.విజేతలకు బహుమతి ప్రధానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ

విశాలాంధ్ర,పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాలమేరకు కమ్యూనిటీ పోలీసింగ్(ఫ్రెండ్లీ పోలీసింగ్) లో భాగంగా పార్వతీపురం రూరల్ పోలీసుల సారథ్యంలో పార్వతీపురం రూరల్ పరిధిలోగల గ్రామాలకు చెందిన వారితో శనివారంనాడువాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు .ఈపోటీలకు ముఖ్యఅతిథిగా పార్వతీపురం రూరల్ సర్కిల్ సీఐ ఏస్ .గోవిందరావు హాజరయ్యి పోటీలను ప్రారంభించగా పార్వతీపురం రూరల్ ఎస్ఐ సంతోషి మరియు సిబ్బంది పాల్గొన్నారు .మొత్తం 13 టీమ్లు పోటీలలో పాల్గొన్నాయి.ఈవాలీబాల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ఇవ్వడం జరిగిందని ఎస్ఐ సంతోషి తెలిపారు.

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : సీఐ గోవిందరావు

విశాలాంధ్ర-కొమరాడ : యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలంటూ పార్వతిపురం రూరల్ సీఐ ఎస్ గోవిందరావు అన్నారు శనివారం కొమరాడ పోలీసు వారి ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు మండలంలో మొత్తం 16 టీములు రాగా శనివారం జరిగిన వాలీబాల్ ఫైనల్ మ్యాచ్లో మొదటి బహుమతి కొండ కోనేరు గ్రామానికి చెందిన బిడ్డిక సతీష్ టీము మొదటి బహుమతి గెలుచుకుంది కెమిసీల గ్రామానికి చెందిన పువ్వల వంశీ రెండో బహుమతి గెలుపొందారు పార్వతిపురం సిఐ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై కి నీలకంతం కోచ్ ఎం కమలాకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం ఓటు హక్కుపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి పౌరుడు ఓటురుగా నమోదు చేసుకోవాలని సూచించారు. గత ఎన్నికలలో 70 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యానికి పునాది ఓటు హక్కని చెప్పారు. 15 సంవత్సరాల కృషికి ఫలితం 2024 ఎన్నికలలో ఓటు వినియోగం కనపడిందన్నారు. 20 వేల మంది పివిటిజిలను ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలైన గిన్నెలకోట, ఇంజరి, జామిగుడ గ్రామాలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. ఎక్కువ మందిని ఓటరుగా నమోదు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. ప్రతీ సంవతం వచ్చే సంక్రాంతిలాగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరాన్ని జరుపుకుంటున్నా మన్నారు. మృతి చెందిన ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి.ఆర్.ఓ. కె.పద్మలత, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, డిగ్రీ కళాశాల లెక్చరర్ గౌరీ శంకర్ పాడేరు తాహశీల్దార్ వంజంగి త్రినాధరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగూడ : మండలంలోని అరకు ప్రభుత్వ పాఠశాలలో

ఓటర్ల దినోత్సవం ఆ పంచాయతీ సర్పంచ్ జి శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం దుంబ్రిగుడలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలిలోని జాతీయ రహదారిలో జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శారద మాట్లాడుతూ ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును పొందాలని ఆమె సూచించారు. అనంతరం ప్రతిజ్ఞను చేశారు. విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ జూనియర్ కళాశాల అకడమిక్ గైడెన్స్, మానిటర్ ఇన్చెల్ ఇన్చార్జి వీవీస్ చంద్రశేఖర్, అధ్యాపకులు పూర్ణేశ్వరరావు, పార్వతమ్మ, సరోజిని, కోడలక్ష్మి, సౌజన్య, రమేష్, కమల్నాథ్, రమేష్, విద్యార్థులు అరుకు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాచిపెంట : జాతీయ వాటర్స్ డే దినోత్సవం సందర్భంగా

మండల కేంద్రమైన పాచిపెంటలో మండల తాసిల్దార్ డి.రవి ఆధ్వర్యంలో విద్యార్థినిలతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు నినాదాలు చేస్తూ ఓటర్స్ డే ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల తాసిల్దార్ బి రవి కోరారు 89 ఏళ్ల అబ్దుల్ హమీద్ రిటైర్డ్ టీచర్ ను కలిసి ఘనంగా సన్మానించారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బందితోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వై.రామవరం : వై.రామవరంలో శనివారం 15వ జాతీయ

ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కార్యాలం నుండి స్థానిక బస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటుకు నోటు విధానాన్ని వ్యతిరేకించాలని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఓటు ప్రయోజనాలను వివరించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 వెంకటరమణ, ఆర్ఐ శాంత కుమారి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.శంకరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.శ్రీను, కళాశాల అధ్యాపకులు ర్యాలీ నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారందరు ఓటు హక్కు పొందాలని చెప్పారు. అదే విధంగా మాదిమళ్ల గ్రామంలో ఓటర్ల దినోత్సవాన్ని

నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం : ప్రజాస్వామ్యం మనుగడకు ఓటే

ప్రాణవాయువు అని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవమును పురస్కరించుకొని గంగవరం మండలంలో గల 37 మంది బూత్ స్థాయి అధికారులు అందరూ వారి వారి పోలింగ్ స్టేషన్ల వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గంగవరం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల లోని పోలింగ్ స్టేషన్ వద్ద పిల్లలతో మానవహారం నిర్వహించా రు. సదరు కార్యక్రమం నందు ఓటర్ల ప్రతిజ్ఞ చేసి ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించారు. అనంతరం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల యందు నలుగురు సీనియర్ సిటిజన్ లకు శాలువలు కప్పి పులమాలలతో సన్మానం చేశారు. ఆశ్రమ బాలికల పాఠశాల బాలికలకు ముగ్గుల పోటీ నిర్వహించి సర్టిఫికెట్లు మరియు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశానికి ప్రథమ పౌరులు అయిన ఓటర్లు అందరూ తమ యొక్క ఓటును తప్పక వినియోగించుకోవాలని, మరియు ఓటు హక్కు నమోదు కానివారు 18 సంవత్సరాలు నిండగానే తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి కలుముల అక్కమ్మ, డిప్యూటీ తాసిల్దార్ కే తేజస్విని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి లక్ష్మణరావు, బాలి కోన్నత పాఠశాల ఉపాధ్యాయులు తహశీల్దార్ వారి కార్యాలయ సిబ్బంది మరియు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొనియున్నారు.

చింతపల్లి : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవాలని మండల డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ అన్నారు. 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో శనివారం ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ

ఓటు హక్కు పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఓటర్ గా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 18 ఏళ్లు నిండిన ఓటు హక్కు కలిగిన వారందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కురుపాం : ఓటు ప్రజలు భవిష్యత్ ను నిర్ణయిస్తుందని

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎం.రమణమ్మ సూచించారు. శనివారం 15వ జాతీయ ఓటరు దినోత్సవంను రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధులైన సీనియర్ ఓటర్లు ను ఘనంగా సన్మానించారు. అనంతరం జూనియర్ కళాశాల విద్యార్థులు తో కలిసి జాతీయ ఓటరు దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మెయిన్ రోడ్డు లో మానవహారం చేపట్టీ ఓటు హక్కు సద్వినియోగం, ఎన్నికల నిబంధనలు, ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కళాశాల అధ్యాపకులు ,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డతీగల : ప్రతి ఒక్కరు ఓటు హక్కు ను వినియోగించు

కోవాలని అడ్డతీగల తహసీల్దార్ పిలుపునిచ్చారు. శనివారం అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయం లో సీనియర్ సిటిజన్స్ శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఎస్సై, డిప్యూటీ తహసీల్దార్, బూత్ లెవెల్ ఆఫీసర్లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీతానగరం : వచ్చే సోమ, మంగళ, బుధవారంలలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు శంబర పోలమాంబ అమ్మవారి జాతర సందర్భంగా రోడ్డు ప్రక్కన ఉండే గ్రామాల్లో పారిశుధ్య నిల్వలు తొలగించే కార్యక్రమం చేపట్టడంతోపాటు గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను ముమ్మరముగా నిర్వహిస్తున్నట్లు

ఎంపీడీవో త్రివిక్రమరావు పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మలు తెలిపారు. శనివారంనాడు బగ్గందొర వలస,తామరకండి, చినబోగిలి, పెద బోగిని, గుచ్చిమి, కాసాపేట, గెడ్డలుప్పి, కొత్తవలస, లచ్చయ్యపేట, జోగంపేట తదితర గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జి.మాడుగుల: మండలం కోరాపల్లి పంచాయితీలో శనివారం

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసి ఓటు హక్కు వినియోగం వాటి గురించి తెలియ పరిచడం జరిగింది. అనంతరం ముగ్గులు పోటీలు నిర్వహించారు పాల్గొన్న వారికి అనంతరం బహుమతులు బహుకరించారు ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు. ఉపాధ్యాయులు, సచివా లయం స్టాఫ్, ఎంపీటీసీ వెంకటరమణ, టిడిపి యువ నాయకులు కోరాబు శ్రీనువాసనాయుడు, చిట్టి నాయుడు, సతీష్, వార్డ్ నెంబర్ సూర్యనారాయణ, గ్రామస్తులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం: 18 సంవత్సరాల దాటిన వారందరు ఓటు హక్కు పొందేందుకు అర్హులని ఎంపీడీవో ఎస్ సాల్మన్ రాజు

అన్నారు, శనివారం నాడు 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ప్రారంభిస్తూ ఆయన మాట్లాడుతూ భారతదేశ ఎన్నికల అధికారి చూచనల మేరకు జనవరి 25 తేదీన జాతీయ ఓటరు దినోత్సవం గా పరిగణించారు, గనుక 18 సంవత్సరాల వయసు దాటిన వారందరూ తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు, ఎల్విన్ పేట జంక్షన్ నుండి గుమ్మలక్ష్మీపురం వరకు యువత చేత ర్యాలీ నిర్వహించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలని అధికారులను కోరారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, బిడ్డిక బీముడు, ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రబ్బ లోవరాజు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు,

శిధిల పశు వైద్యశాలలకు తదుపరి చర్యల కొరకు పైఅధికారులు నివేదించాం

జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా.మన్మధరావు

విశాలాంధ్ర-బెలగాం : బలిజిపేట మండలంలోని గలావల్లి, చిలకలపల్లి, పలగర తదితర గ్రామాల్లోని పశు వైద్య శాలల భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని, వాటికి తదుపరి చర్యలు నిమిత్తం ప్రతిపాదనలను ఇదివరకే పై అధికారులకు నివేదించినట్లు జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా.ఎస్.మన్మధరావు తెలిపారు.

ఏరియా ఆసుపత్రిలో విజయవంతంగా 16 సిజేరియన్స్

విశాలాంధ్ర-సీతంపేట : స్థానిక ఏరియా ఆసుపత్రిలో 23,24,25,తేదీలలో 16, వివిధ రకాల సిజేరియన్స్ విజయవంతంగా చేయడం జరిగిందని ఆసుపత్రి సూపరిటెంట్ బి. శ్రీనివాసరావు తెలిపారు. మేజర్ సిజరిన్స్ 5 ఎల్ ఎస్ సి ఎస్ 3,మైనర్ సిజేరియన్స్ 8 విజయవంతంగా చేయడం జరిగింది అని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సలలో పాల్గొన్న వైద్యాధికారులు, డాక్టర్ డివి శ్రీనివాస్ సివిల్ సర్జన్, డాక్టర్ ఏ జయ కృష్ణ సివిల్ సర్జన్, డా "హరీష గైనకాలజిస్ట్, డా "జె. రత్నాకర్ మత్తు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇండియన్ స్టాండర్డ్స్పై అవగాహనా యాత్ర

విశాలాంధ్ర-కురుపాం : బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులకు బొబ్బిలి గ్రోత్ సెంటర్లో గల బెర్రీ ఎల్లోయిస్ కంపెనీకి ఇండస్ట్రియల్ విజిట్ తీసుకుని వెళ్ళి ఇండియన్ స్టాండర్డ్స్పై అవగాహనా యాత్ర శనివారం నిర్వహించారు. అక్కడ కంపెనీ సిబ్బంది కంపెనీలో విధివిధానాలు, ఐఎస్ఐ స్టాండర్డ్స్తో తయారీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు రవాణా, భోజన వసతి పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిందని ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి తెలిపారు.

నేడు జరిగే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



విశాలాంధ్ర-పాడేరు : ఈనెల 26న (నేడు) రిపబ్లిక్ డే పురస్కరించుకొని ఆల్ ఇండియా తౌహీద్ జమాత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా మహా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం అధ్యక్షులు అనీష్, కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్, కోశాధికారి అబ్దుల్ బషీద్ కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో భారీ ఎత్తున 75 వ రిపబ్లిక్ డే పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారని ఔత్సాహికులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు శాఖ కార్యవర్గం పిలుపునిచ్చింది. ప్రతి ఏడాది భారీగా ముస్లిం సోదరులు నిర్వహించే ఈ 17వ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. గిరిజన ప్రాంతంలో అనేకమంది రక్తహీనతతో బాధపడుతున్నారని, గర్భవతులు ప్రసవ సమయంలో, ప్రమాదాల బారిన పడినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో రక్తపు నిలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి ప్రతి ఏటా ముస్లిం సోదరులు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మానవతను చాటుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఉన్నత అధికారుల సహాయ సహకారాలతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను నూతన కార్యవర్గం విస్తృతం చేస్తుందని ప్రజా శ్రేయస్సు కోసం జిల్లా వాసులంతా సహకరించాలని ఉద్యోగులు, వ్యాపారులు మరింత తోడ్పాటు అందించాలని కార్యవర్గ బృందం పిలుపునిచ్చారు. 26న జరిగే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసి మానవతవాదులుగా నిలవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు, ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్,కోశాధికారి సూర్యారావు కమిటీ సభ్యులు బృందం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

82 శాఖలకు చెందిన 487 మంది అధికారులను ఉత్తమ అధికారులుగా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్ల యంత్రాంగం సర్వంసిద్ధంచేసింది. వేదికతోపాటు ఆవరణ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆదివారం ఉదయం 9.00గం.లకు ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ చే జాతీయపతాక ఆవిష్కరణతో వేడుకలు ప్రారంభం కానున్నాయి. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డిల సమక్షంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసుల కవాతు, మార్చ్ ఫాస్ట్ తదుపరి జిల్లా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ సందేశం చదివి వినిపిస్తారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు,జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల పంపిణీ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసేలా ఎగ్జిబిషన్ తదితర కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. జిల్లా కలెక్టర్ కు పోలీసు వందన సమర్పణతో కార్యక్రమం ముగియనుంది. వేడుకలకు వచ్చే అతిథులకు, ఆహుతులకు కుర్చీలు, తాగునీరు, ఇతర ఏర్పాట్లను చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఇదిలా ఉండగా జిల్లాలోని 82 శాఖల పరిధిలో 487 మందికి ఉత్తమ అధికారులుగా ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డిల చేతుల మీదుగా వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు. జిల్లాస్థాయిలో ఎంపిక చేసిన వారిలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, పార్వతీపురం సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులు %ఓ% సబ్ కలెక్టర్లు యశ్వంత్ కుమార్ రెడ్డి, అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా వ్యవసాయ అధికారి కె . రాబర్ట్ పాల్, జిల్లా పశు వైద్యాధికారి మన్మధరావు, డిఎం సివిల్ సప్లై శ్రీనివాసరావు, డ్వామా పిడి రామచంద్రరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.మంజులవీణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ తిరుపతి నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి గయాజుద్దీన్, డిసిహెచ్ఎస్ డాక్టర్ వాగ్దేవి, జిల్లామలేరియా అధికారి డాక్టర్ మణి, ఇరిగేషన్ జిల్లా అధికారి అప్పలనాయుడు, ఇలా క్రీడా అధికారి ఎస్ వెంకటేశ్వరరావు, జిల్లా రవాణా శాఖ అధికారి ఎం. శశి కుమార్, జిసిసి డివిజనల్ మేనేజర్ వి మహేంద్ర కుమార్, జట్టు సంస్థతోపాటు జిల్లెలమూడి అమ్మా సేవా సమితిలను ఉత్తమ సంస్థలుగా ఎంపిక చేశారు.

సీతానగరం మండలంలో... మండలంలో ఎస్సైగా పనిచేస్తున్న రాజేష్, ఉపతహసిల్దారుగా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు, నిడగల్లు పశువైద్యాధికారిగా పనిచేస్తున్న ఎస్. రామారావు, టైపిస్ట్

అగ్ని ప్రమాదాల నుండి రక్షణపై అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : గ్యాస్, ఎలక్ట్రికల్ ద్వారా వాహనాలల్లో, బస్సులలో జరిగే అగ్ని ప్రమాదాల నుండి రక్షణ, మంటలను అర్పడంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వాహన చోదకులు వాహనం డ్రైవింగ్ చేసేటప్పుడు మెలకువలు పాటించాలని సూచించారు.ప్రతి స్కూల్బస్లో తప్పనిసరిగా అగ్ని ప్రమాదాలను నివారించే యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని, మంటలను ఆర్పే యంత్రంలను తప్పనిసరిగా రెన్యువల్ చేయించాలని పేర్కొన్నారు. అనుకోని ఘటనలో వాహనముల నుండి మంటలు వస్తే, మంటలను ఎలా ఆర్పాలో డ్రైవర్లకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. సుమారు 350 మంది స్కూల్ బస్సు, స్కూల్ ఆటో డ్రైవర్స్, సిసి బస్సు, స్టేజి క్యారేజ్ బస్సు డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. పొరబాటున జరిగే ప్రమాదాల నుంచి క్షతగాత్రులను రక్షించి వారికీ నిస్వార్థంగా సేవ చేసే వారికి(గుడ్ సమారిటన్) ప్రభుత్వం రూ: 5 వేల నగదు బహుమతి అందిస్తుందని అయన తెలిపారు. వాహన డ్రైవర్లకు ఆరోగ్యం, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ ప్రమాదాలు, అధిక

ప్రయాణికులతో ప్రయాణం, హెల్మెట్ ధారణ, ఓవర్ స్పీడ్ యితర రహదారి భద్రతపై అవగాహన నిరహించారు. స్కూల్ బస్సు డ్రైవర్లు, స్కూల్ పిల్లలను తరలించే వాహన డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు. స్కూల్ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం వాహన చోదకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.శశికుమార్, జి.సత్య నారాయణ, యన్.రమేష్కుమార్, బి.కాశిరాం నాయక్, ఎ.వర ప్రసాద్, సహాయ ఇందన శకట తనిఖీదారులు, రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి కాఫీ రైతులు మోసపోవద్దు

జిసిసి మేనేజర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : కాఫీ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అరకు బ్రాంచ్ జిసిసి మేనేజర్ శ్రీనివాసరావు చెప్పారు మండలంలోని గుంట గన్నెల పంచాయతీలో శనివారం సందర్శించి కాఫీ రైతులతో మాట్లాడిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాఫీ రైతులకు న్యాయం చేకూర్చే విధంగా కాఫీ పంటను జిసిసి ద్వారా కొనుగోలు చేస్తుందని చెప్పారు. రైతులకు తగిన గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేస్తున్నామని రైతులు కాఫీ పంటను వారపు సంతల్లో, గ్రామాల్లో దళారులకు విక్రయించి మోసపోకుండా జిసిసి సిబ్బందికి విక్రయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోటేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోసారి వాయిదా పడిన పీసా ఎన్నికలు

విశాలాంధ్ర-వై.రామవరం : వై.రామవరంలో పీసా చట్టం గ్రామసభ ఎన్నికలు ఆరోసారి వాయిదా పడ్డాయి. శనివారం నిర్వహించిన ఎన్నికలకు 205 మంది కోరం రావాల్సి ఉండగా కేవలం 40 మంది మాత్రమే హాజరయ్యారని ఎన్నికల అధికారి హరి తెలిపారు.అభ్యర్థులను ఎన్నుకునేందుకు చేతులు ఎత్తే ప్రక్రియ పై ఓటర్లు వెనకంజ వేస్తున్నట్లు పలువురు తెలుపుతున్నారు.కార్యక్రమం లో ఈవో పి ఆర్ డి శివకుమార్, పంచాయితీ కార్యదర్శి లోవరాజు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిసా కమిటీలకు ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-సీతంపేట : మన్యంలో ఐడిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన పిసా ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన సెక్రెటరీ మరియు ఉపాధ్యక్షులకు పూర్తిస్థాయి ప్రాధాన్యం కల్పించాలని, ఏజేఏసీ ఆధ్వర్యంలో పిసా ఉపాధ్యక్షులు, సెక్రెటరీ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అని ఏజేఏసీ నాయకులు తెలిపారు. పిసా కమిటీలు ఏర్పడి ఇన్నాళ్లైనా కూడా అధికారకంగా ఎటువంటి విధులు, బాధ్యతలు, విధివిధానాలనేది ప్రభుత్వపరంగా తెలియజేయలేదు. వాటిని తొందరగా కమిటీలకు బాధ్యతల అప్పగించే విధంగా చర్యలు తీసుకోగలరని ఏజేఏసీ డిమాండ్ చేశారు. పిసా కమిటీలకు ఏర్పడిన కూడా ఎటువంటి పీస తీర్మానాలు ఇప్పటివరకు తీర్మానం చేయాలని ఇది కూడా కమిటీలకు తెలియజేయకుండా ప్రభుత్వం ఆలసత్వం వహించడం బాధాకరం దీనిని ఏజెన్సీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇకనైనా పూర్తిస్థాయి అధికారాలు కలిగినట్లు అధికారులు చర్యలు చేపట్టి వారి యొక్క ఎన్నికకు గౌరవ కల్పించి వారి యొక్క విధులు నిర్వహించడానికి తోడ్పడటానికి సహాయం అందించాలని ఏజేఏసీ కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఏ జేఏసీ నాయకులు బిడ్డిక. శ్రీనివాసరావు, బిడ్డిక ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే పైపులైన్ వేసి ప్రజలకు నీరు అందించాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని ములకనపల్లి పంచాయతీ పరిధిలోని ముల్కనపల్లి, గొల్లగూడెం, గ్రామాల్లో శనివారం పండ గోపాల్ అధ్యక్షన సిపిఎం శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సోయం. చిన్న బాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న గిరిజన ప్రజలకు తాగునీరు అందించలేక పోతుందని విమర్శించారు. జల జీవన్ మిషన్ పథకం గత ప్రభుత్వంలో మంజూరు అవటం జరిగిందనీ జలజీవన్ మిషన్ ద్వారా ఈ ప్రభుత్వం హయాంలో బోర్లు దించారు అయినా పైపు లైన్ ఇవ్వకుండా ఆపేశారు గత ప్రభుత్వం వైఫల్యం ఈ ప్రభుత్వం వైఫల్యం అర్థం కాని స్థితిలో ప్రజలు ఉన్నారని అధికారులను అడగగా అధికారులు బెడ్డింగ్ తాగునీరు అందిస్తామని జలజీవన్ పథకం నిలిపివేశారని వారు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు బెడ్డింగ్ తాగునీరు అందించాలంటే చాలా సంవత్సరాలు పడుతుందని అంతవరకు ప్రజలు మంచినీరు చాలా ఇబ్బందులు పడతారని వచ్చే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని అధికారులు స్పందించి తక్షణమే బోరు దించిన వాటికి పైపులైన్లు ఇచ్చి ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని సిపిఎం జిల్లా నాయకులు సోయం. చిన్నబాబు డిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో సర్పంచ్ సవలం. మారయ్య, శాఖ సెక్రెటరీ బంగారు. ప్రసాద్, సవలం. కన్నయ్య, నూనె.దేసయ్య, నూనె నాగేశ్వరరావు, ప్రభాకర్, కన్నయ్య, రాములు, కారం. రమేష్, కారం రత్తయ్య, వాసు, సీసం. సురేష్, తదితరులు పాల్గొన్నారు.